ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 29.11.2025 సమయం : 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. మేడారం జాతరకు జాతీయ హోదా సాధ్యం కాదని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.
2. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని 50 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.
3. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రానికి పలు ప్రాజెక్టులు , పెట్టుబడులు తీసుకొస్తున్నామని మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.
4. రాష్ట్రంలో మొదటి దశ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల గడువు ఈ సాయంత్రంతో ముగిసింది.

మేడారం జాతరకు జాతీయ హోదా

మేడారం జాతరకు జాతీయ హోదా సాధ్యం కాదని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. దేశంలో ఏ ఉత్సవాలకు జాతీయ హోదా లేదని పేర్కొన్నారు. మేడారం జాతర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. ఈ రోజు హన్మకొండలో వేయి స్తంభాల దేవాలయాన్ని సందర్శించిన నేపథ్యంలో ఆయన మాట్లాడారు. వరంగల్ కు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని హెరిటేజ్ సిటీ , స్మార్ట్ సిటీకి నిధులు ఇచ్చామని గుర్తుచేశారు . ప్రసాద్ స్కీమ్ లో భాగంగా రామప్ప, భద్రాచలం, జోగులాంబ ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు.

వరంగల్ జిల్లా పి టి సి

కాజీపేట – కిషన్ రెడ్డి

ఏకకాలంలో అనేక రైల్వే ప్రాజెక్టులతో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంపై కేంద్రం దృష్టి సారించిందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. కాజీపేటలోని రైల్వే తయారీ యూనిట్‌ను కేంద్ర బొగ్గు , గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఈ రోజు పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ .. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ

పనులు 75 శాతం మేర పూర్తయ్యాయని , ఈ ప్రాజెక్టును వచ్చే ఏడాది నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. దీని ద్వారా స్థానిక యువతకు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ ప్రాజెక్టుతో తెలంగాణ రాష్ట్ర ప్రజల చిరకాల స్వప్నం సాకారమవుతోందని అన్నారు. 2023లో కాజీపేటలో రైల్వే తయారీ యూనిట్ నిర్మాణానికి ప్రధాని శంకుస్థాపన చేశారని , పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. 521 కోట్ల రూపాయల వ్యయంతో రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ ఈ ప్రాజెక్టును అమలు చేస్తోందన్నారు.

సౌండ్ బైట్.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

అంతకుముందు కిషన్ రెడ్డి వరంగల్ రైల్వే స్టేషన్ ను పరిశీలించారు. స్టేషన్లో అందిస్తున్న ప్రయాణికుల సౌకర్యాల పైన అధికారులతో సమీక్షించారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వరంగల్ పీటీసీ

భట్టి

రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని 50 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. విద్యుత్ పరిస్థితి,

భవిష్యత్ అవసరాల కోసం సన్నద్ధతపై ఉప ముఖ్యమంత్రి ఈరోజు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. 2047 నాటికి 3 ట్రిలియన్‌ల ఎకానమీ లక్ష్యాన్ని చేరుకోవాలంటే , దానికి అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తిని పెంచాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. 2047 నాటికి 39 వేల మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంటుందని అంచనా వేశారు. గత పదేళ్లలో గ్రీన్ ఎనర్జీ స్టోరేజీ విషయంలో రాష్ట్రం వెనుకబడిందని , దీన్ని అధిగమించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. త్వరలోనే హైదరాబాద్ గ్లోబల్ హబ్‌గా మారుతుందని, దీనికి పటిష్టమైన విద్యుత్ సరఫరా అవసరమని భట్టి వివరించారు.

Bite: భట్టి

HYD –PTC

దివ్యాంగుల క్రీడా పోటీలు

డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు కొత్తగూడెంలో దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో మొదటి స్థానంలో నిలిచిన వారికి.. దివ్యాంగుల

సంక్షేమ శాఖ హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ప్రత్యేక స్పోర్ట్స్ అకాడమీలో అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనేలా శిక్షణ ఇస్తామని జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి స్వర్ణలత లెనినా  తెలియజేశారు.

సంగారెడ్డి జిల్లాలో సైతం జిల్లా స్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ .. దివ్యాంగులు అన్ని రంగాలలో అద్భుతమైన ప్రతిభను కనబరుస్తున్నారని తెలిపారు. పోటీల అనంతరం విజేతలకు బహుమతులు అందజేసారు.

సంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం

తుమ్మల

ఖమ్మం నగరంలో 24 గంటల పాటు  తాగు నీరు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. ఈరోజు ఖమ్మంలో పర్యటించి న ఆయన.. 50.25 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ .. ప్రతి ఒక్కరూ ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు బాధ్యతతో వ్యవహరించాలన్నారు. అమృత్ పథకం కింద  ఖమ్మం మున్సిపాలిటీకి 220 కోట్ల రూపాయలు మంజూరు

అయ్యాయని..  అధికారులు,  ప్రజా ప్రతినిధులు  కలిసి  చేపట్టాల్సిన పనుల డిపిఆర్ ను తయారు చేయాలని సూచించారు.

PTC, khammam

**MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ  ,  విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం  రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 12 8వ సంచిక. కాగా  ,  ఈ కార్యక్రమం ఆకాశవాణి  ,  దూరదర్శన్ మొత్తం నెట్వర్క్, AIR న్యూస్ వెబ్సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ  YouTube ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది.  రాత్రి 8 గంటలకు తెలుగు అనువాదం పున:ప్రసారం అవుతుంది.

**NSD**

సంగీత కచేరీ

ఆకాశవాణి దేశవ్యాప్తంగా 24 నగరాల్లో 181 మంది ప్రముఖ సంగీత కారులతో 67వ ఆకాశవాణి సంగీత సమ్మేళనం 2025ను నిర్వహిస్తోంది. దీనిలో భాగంగా ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం ఈరోజు.. ఆకాశవాణి సంగీత

సమ్మేళనం కచేరిని నిర్వహిస్తోంది. హైదరాబాద్ నాంపల్లిలోని సురవరం ప్రతాప రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ కళామందిరంలో ఈ కార్యక్రమం జరుగుతోంది. కర్ణాటక శాస్త్రీయ సంగీతం, జానపద సంగీత కళాకారులు ఈ కచేరీలో పాల్గొంటున్నారు.

Pn

సీతక్క

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే ప్రజల సంక్షేమం కోసం పథకాలు అమలు చేస్తోందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. తమ పాలనలో పలు ప్రాజెక్టులు , పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొ స్తున్నామని అన్నారు . వీటిని ప్రజలకు వివరించేందుకు 10 రోజులపాటు తాము ప్రజా పాలనా దినోత్సవాలను నిర్వహిస్తున్నామని , వాటిని అడ్డుకునేందుకే దీక్షా దివస్ ను 10 రోజులు చేయాలని బీఆర్ఎస్ కుట్ర చేసిందని విమర్శించారు.

డెస్క్

దీక్షా దివస్

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ అధ్యక్షుడు , మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన సందర్భాన్ని గుర్తు చేస్తూ ఆ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్‌ను నిర్వహిస్తోంది. 2009లో ఇదే రోజున బీఆర్ఎస్ అధినేత కే. చంద్రశేఖర్ రావు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధ్యమైందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు అన్నారు. బీఆర్ఎస్ అధినేత చంద్రశేఖర్ రావు చేపట్టిన ఆమరణ నివాహార దీక్ష ఉద్యమ గతిని మలుపు తిప్పిందని మాజీ మంత్రి , బీఆర్ఎస్ సీనియర్ నాయకులు హరీష్ రావు అన్నారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ .. చంద్రశేఖరరావు పోరాట ఫలితంగా తెలంగాణ వచ్చిందని, తొమ్మిదేళ్ల తమ పార్టీ పరిపాలనలో ఎంతోమంది పేద విద్యార్థులు గురుకులాల్లో విద్య అభ్యసించారని ఉన్నత శిఖరాలు అధిరోహించారని గుర్తు చేశారు.

డెస్క్, ఆసిఫాబాద్

లింగ నిర్ధారణ పరీక్షలు

లింగ నిర్ధారణ పరీక్షలు నేరమని , రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ రజిత అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఈ రోజు జరిగిన PCP NGT అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే మూడేళ్ల జైలుశిక్షతో పాటు 10 వేల రూపాయల జరిమానా విధిస్తామన్నారు.

బైట్: డాక్టర్ రజిత, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి, సౌండ్ బైట్

Ptc, రాజన్న సిరిసిల్ల జిల్లా

నామినేషన్లు

రాష్ట్రంలో మొదటి దశ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల గడువు ఈ సాయంత్రంతో ముగిసింది. నామినేషన్ల పరిశీలనకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. రేపు అధికారులు నామినేషన్లను పరిశీలించి.. ఆమోదం

పొందిన అభ్యర్థుల జాబితాను రూపొందిస్తారు. తిరస్కరించిన నామినేషన్లపై సబ్ కలెక్టర్ వద్ద అప్పీల్ చేసుకునే అవకాశం కల్పించారు. డిసెంబర్ 3వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంది. ఆ తర్వాత పోటీలో ఉన్న సర్పంచ్ అభ్యర్థులు, వార్డుల అభ్యర్థుల జాబితాను ప్రచురిస్తారు. ఈ విడతలో 4,236 సర్పంచి, 37,440 వార్డు సభ్యుల పదవులకు ఎన్నికలు జరుగుతాయని రాష్ట్రం ఎన్నికల సంఘం తెలిపింది.

డెస్క్

ఎన్నికలు.. సూర్యాపేట

గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా సూర్యాపేట జిల్లాలోని సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘాతో పాటు.. ఎన్నికల నిర్వహణకు 5 అంచెల పోలీసు భద్రత ఉంటుందని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ తెలిపారు.. ఎన్నికల నేపథ్యంలో గత అనుభవాల దృష్ట్యా జిల్లాలోని సమస్యాత్మక గ్రామాలలో పరిశీలించారు.

పీటీసీ నల్గొండ

యాదాద్రి భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల మొదటి దశలో ఆరు మండలాల్లోని 153 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరుగుతున్నాయని కలెక్టర్ భాస్కర్‌రావు తెలియజేశారు.  5 నుంచి  6 గ్రామాలకు ఒక క్లస్టర్‌గా నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.  ఇవాళ బ్యాంకు సెలవు కారణంగా వార్డు సభ్యుల నామినేషన్ వేసిన అభ్యర్థులు సోమవారం వరకు బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించడానికి అవకాశం ఇచ్చామని తెలిపారు.

పీటీ సీ, యాదాద్రి భువనగిరి

ముసాయిదా విత్తన చట్టం

కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కొత్త  విత్తన చట్టం  – 2025 ముసాయిదాపై అభిప్రాయ సేకరణ  చేపడుతున్నామని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య అన్నారు.  ఈ రోజు  జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ...  ఈ అభిప్రాయ సేకరణ వివరాలను ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని తెలిపారు.

పీటీసీ మంచిర్యాల జిల్లా

దిత్వా తుఫాను

దిత్వా తుఫాను నైరుతి బంగాళాఖాతం ఉత్తర శ్రీలంక తీరాన్ని ఆనుకుని కొనసాగుతోంది. ఇది ఉత్తర వాయువ్య దిశగా కదులుతూ రేపు తెల్లవారుజామున నైరుతి బంగాళాఖాతంలో ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంత సమీపంలోకి చేరుకునే అవకాశం ఉందని వాతావరణ విభాగం తెలిపింది. దీని ప్రభావంతో రానున్న 4 రోజుల్లో రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

pn